సాక్షి రంగారెడ్డి

ఆదివారం । 12 । నవంబర్ । 2023

మోదీ.. ఎ.బి.సి.డి



ఎస్సీ వర్గీకరణ నినాదాలతో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ దద్దరిల్లింది. జై మాదిగ నినాదాలతో.. డప్పు దరువులతో మార్మోగింది. ప్రధాని మోదీ, మందకృష్ణ మాదిగ భావోద్వేగ సన్నివేశాలు.. ఉద్విగ్న క్షణాలు.. ఉత్తేజభరిత ప్రసంగాలతో ప్రాంగణం హోరెత్తింది. దండోరా నాట్యమాడింది. ఏబీసీడీ వర్గీకరణ నినాదం జనరంజితమైంది. ప్రధాని హామీలతో మాదిగల్లో ఆత్మవిశ్వాసం ఇనుమడించింది. శనివారం తెలుగు రాష్ట్రాల్లో వివిధ ప్రాంతాల నుంచి లక్షలాదిగా తరలి వచ్చిన మాదిగలు నగర వ్యాప్తంగా కదం తొక్కారు. ఎస్సీ వర్గీకరణను వెంటనే ప్రారంభించాలని నినదించారు. విశ్వరూప మహాసభను విజయవంతం చేశారు.



న్యూస్‌రీల్

35,23,219

- జిల్లాలో తేలిన ఓటర్ల సంఖ్య

సాక్షి, రంగారెడ్డిజిల్లా: జిల్లా ఓటర్ల తుది జాబితా శనివారం విడుదలైంది. ఎనిమిది నియోజకవర్గాలు 3,369 పోలింగ్ బూతుల పరిధిలో మొత్తం 35,23,219 ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 18,22,366, మహిళలు 16,99,600 ఉన్నారు. 454 మంది థర్డ్ జెండర్లు ఉండగా, 207 మంది ఎన్‌ఆర్‌ఐలు, 592 మంది సర్వీసు ఓటర్లు ఉన్నారు. ఈ మేరకు జిల్లా ఎన్నికల అధికారి భారతి హోళికేరి శనివారం తుది జాబితా విడుదల చేశారు. అక్టోబర్ 4న ఎన్నికల కమిషన్ విడుదల చేసిన తుది ముసాయిదా ప్రకారం జిల్లాలో 33,56,056 మంది ఓటు హక్కును నమోదు చేసుకుని ఉన్నారు. ఆ తర్వాత కూడా ఎన్నికల కమిషన్ కొత్త ఓటర్లకు అవకాశం కల్పించింది. ఈ నెల 11 వరకు 1,67,163 మంది ఓటు హక్కును నమోదు చేసుకున్నారు. శేరిలింగంపల్లిలో అత్యధికంగా 7,32,587 మంది ఓటర్లు ఉండగా, అత్యల్పంగా షాద్‌నగర్‌లో 2,36,392 మంది ఉన్నారు.

ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రత

కలెక్టర్ భారతి హోళికేరి

సాక్షి, రంగారెడ్డిజిల్లా: ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతి హోళికేరి తెలిపారు. ఈ మేరకు శనివారం కలెక్టరేట్‌లో జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు, పోలీస్ జనరల్ అబ్జర్వర్లు, రాచకొండ, సైబరాబాద్ పోలీసు కమిషనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లాలో ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేసేందుకు చేపట్టిన చర్యల గురించి, జిల్లాలోని ఎనిమిది నియోజక వర్గాలకు సంబంధించిన సమాచారం, తీసుకొన్న చర్యలు అబ్జర్వర్లకు వివరించారు. జిల్లాలో నూతనంగా ఓటరుగా నమోదు చేసుకున్న ఓటర్లకు గుర్తింపు కార్డులను పోస్టు, బీఎల్‌ఓల ద్వారా ఓటరుకు చేర్చనున్నట్లు చెప్పారు. ఎనిమిది నియోజకవర్గాల్లో క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసుకొని ఎనిమిది నియోజకవర్గాల ఆర్‌ఓలకు ఈవీఎం, వీవీపాట్, సీయూలను అందించడం జరిగిందన్నారు. జిల్లాలో వచ్చే ఫిర్యాదులపై ఎప్పటి కప్పుడు చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. అనుమతుల జారీలో ఆలస్యం జరగకుండా చూడడంతో పాటు ఉల్లంఘనలపై సత్వరమే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించేందుకు వీలుగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. ఈ నెల 18న ఈవీఎంల రెండో విడత ర్యాండమైజేషన్ చేపట్టి ఆ జాబితా ప్రకారంగా పోలింగ్ స్టేషన్లకు కంట్రోల్, బ్యాలెట్ యూనిట్లు, వీవీ ప్యాట్లు కేటాయిస్తామని, ఈసీ ఆదేశాలకు అనుగుణంగా 25 శాతం సీయూ, బీయూలు, 40 శాతం వీవీ ప్యాట్లు అదనంగా (రిజర్వు) కేటాయించడం జరుగుతుందన్నారు. సమావేశంలో మేడ్చల్ కలెక్టర్ గౌతమ్, రాచకొండ కమిషనర్ డీఎస్ చౌహాన్, సైబరాబాద్ పోలీసు కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఆయా జిల్లాల ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల తనిఖీలో రూ.8.44 లక్షలు స్వాధీనం

మొయినాబాద్: ఎన్నికల కోడ్ నేథ్యంలో పోలీసుల తనిఖీల్లో రూ.8.44 లక్షల నగదు పట్టుబడింది. మండలంలోని హిమాయత్‌నగర్ చౌరస్తాలో శనివారం పోలీసులు, స్పెషల్ టీమ్‌తో కలిసి వాహనాల తనిఖీ చేపట్టారు. ఓ వ్యక్తి తన వాహనంలో రూ.8,44,236 నగదు తీసుకెళ్తున్నట్లు గుర్తించారు. అతని వద్ద ఎలాంటి ఆధారాలు లేకపోవటంతో స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. తోల్‌కట్ట సమీపంలోని ఎస్ఎంఎం ఫామ్‌హౌస్‌లో అనుమతి లేకుండా, ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఎక్కువ మొత్తంలో మద్యం బాటిళ్లు నిల్వ చేసినందుకు పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేశారు. 11.97 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు.

ఏం తమ్మీ.. ఎట్లున్నవ్?

- నీకేం కావాల్నో మేం జూసుకుంటం
- ఓట్లన్నీ గంపగుత్తగా మనకే పడాలె..
- అభ్యర్థుల పోటాపోటీ ప్రయత్నాలు
- యువతకు తాయిలాల ఎర
- మందు, విందులతో ప్రసన్నం



షాబాద్: "ఏం తమ్మీ.. ఎట్లున్నావ్.. ఏం కావాలె.. ఈసారి ఓట్లన్నీ మనకే రావాలె.. మన పార్టీకే ఓటెయ్యాలె.. మనమే అధికారంలోకి వస్తున్నం.. నీతో పాటు మీ ఇంట్లోళ్లయ్, సుట్టాలయ్, దోస్తులందరి ఓట్లు మనకే పడాలే.. ఏమున్నా మనోళ్లొచ్చి చూసుకుంటరు.. ఊళ్లో నువ్వే ముందుండి నడిపియ్యాలె.. ఓట్లన్నీ గంపగుత్తగా మనకే పడాలె.. సోషల్ మీడియాలో మన పార్టీని హోరెత్తించాలె" అంటూ ఆయా పార్టీల అభ్యర్థులు యువతను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డాయి. ఎక్కడ .. ఏ ఊళ్లో చూసినా ఇవే మాటలు వినిపిస్తున్నాయి. అసెంబ్లీ బరిలో నిలిచిన అభ్యర్థులు యువతను ఆకట్టుకునేందుకు తీవ్రంగా యత్నిస్తున్నారు. విందులు, తాయిలాలతో వారిని ప్రసన్నం చేసుకునేందుకు ఆరాటపడుతున్నారు.

యువతే లక్ష్యంగా..

నామినేషన్ల పర్వం ముగియడంతో ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు రెబల్‌గా బరిలో నిలిచిన వారు ఎన్నికల ప్రచారంపై పూర్తిగా దృష్టి సారించారు. గంప గుత్త ఓట్లపై నజర్ వేశారు. ఈ క్రమంలో ఎన్నికల ప్రచారంతో పాటు ఓట్లలో కీలకంగా ఉన్న యువతపై ఫోకస్ పెట్టారు. వారిని తమ వైపు తిప్పుకొనేందుకు శత విధాలా ప్రయత్నిస్తున్నారు. యువత, మహిళలను ఆకర్షిస్తే తమ ప్రచారం సులువు కావడంతో పాటు ఓట్లు కలిసి వస్తాయనే ఆలోచనతో ఉన్నారు. ప్రధాన పార్టీలతో పాటు ఆర్థికంగా బలంగా ఉన్న స్వతంత్ర అభ్యర్థులు సైతం వారిని ఆకట్టుకునేందుకు పోటాపోటీగా ప్రయత్నాలు సాగిస్తున్నారు.

జోరుగా విందులు..

ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు యువత తమ వెంటే ఉండాలనే ఉద్దేశంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు వారిని మందు, విందుల్లో ముంచెత్తున్నారు. తాము కోరుకున్న బ్రాండ్ల మద్యంతో పాటు నాన్ వెజ్‌తో కూడిన దావత్‌లను ఏర్పాటు చేస్తూ నిత్యం వారిని ఖుషీ చేస్తున్నారు. పట్టణాలతో పాటు అన్ని గ్రామాల్లో ప్రస్తుతం ఇదే పరిస్థితి. తమ వెంట తిరిగే యువత ఏమాత్రం నారాజ్ కాకుండా ఉండేలా వారికి అవసరమైన మర్యాదలు చేసేందుకు ద్వితీయశ్రేణి నాయకులకు ప్రత్యేకంగా బాధ్యతలు అప్పగించారు. సదరు నాయకులు యువకులతో నిత్యం టచ్‌లో ఉంటూ వారు అడిగింది కాదనకుండా సమకూర్చుతున్నారు.



కందుకూరు చౌరస్తాలో దీపాలు, టపాసులు కొనుగోలు చేస్తున్న జనం



మొయినాబాద్ రూరల్: హిమాయత్‌నగర్‌లో దొంతులు, ప్రమిదల కొనుగోళ్లు

దీపావళి సందడి

దీపావళి పర్వదినాన్ని ఘనంగా జరుపుకొనేందుకు జిల్లావాసులు సిద్ధమయ్యారు. పండుగను పురస్కరించుకుని శనివారం మార్కెట్లు కళకళలాడాయి. పూలు, ప్రమిదలు, టపాసులు, స్వీట్‌హౌస్‌లు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి.

– కందుకూరు

కాంగ్రెస్‌తోనే మైనార్టీలకు న్యాయం

- సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు, ఎంపీ నాసిర్ హుస్సేన్



మాట్లాడుతున్న నాసిర్ హుస్సేన్

ఆమనగల్లు: కాంగ్రెస్ పార్టీ పాలనలోనే ముస్లిం, మైనార్టీలకు న్యాయం జరుగుతుందని సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు, ఎంపీ నాసిర్ హుస్సేన్ అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక సబ్‌ప్లాన్ అమలు చేస్తామని చెప్పారు. ఆమనగల్లులో శనివారం నిర్వహించిన ముస్లిం మైనార్టీల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అతిథులుగా మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి, పీసీసీ సభ్యుడు అయిల శ్రీనివాస్‌గౌడ్, కడ్తాల కోఆప్షన్ సభ్యుడు జహంగీర్ బాబా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాసిర్ హుస్సేన్ మాట్లాడుతూ.. ముస్లిం, మైనార్టీలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని గుర్తుచేశారు. పార్టీ ముస్లిం, మైనార్టీ డిక్లరేషన్ ప్రకటించిందని చెప్పారు. మైనార్టీ సంక్షేమం కోసం బడ్జెట్‌ను పెంచడంతో పాటు మైనార్టీ యువత, మహిళలకు సబ్సిడీ రుణాల కోసం ఏటా రూ.1000 కోట్లు కేటాయించడం జరుగుతుందన్నారు. ఇళ్లులేని మైనార్టీలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇంటిస్థలంతో పాటు నిర్మాణానికి రూ.5 లక్షలు అందిస్తామని వివరించారు. కాంగ్రెస్‌కు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ మండల మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్, వివిధ మసీదు కమిటీల అధ్యక్షులు గౌస్, ఖలీల్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

గెలుపు కోసం కలిసి పనిచేస్తాం

చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి పామెన భీంభరత్, రెబల్ అభ్యర్థి సున్నపు వసంతం

చేవెళ్ల: కాంగ్రెస్ కుటుంబసభ్యులంతా చేవెళ్ల గడ్డపై పార్టీ జెండాను ఎగురవేసేందుకు కలిసి పనిచేస్తామని ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్, రెబల్ అభ్యర్థి సున్నపు వసంతం అన్నారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించి భంగపడిన సున్నపు వసంతం రెబల్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పార్టీ నాయకులు, ఆయనతో సంప్రదింపులు జరిపి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నివాసంలో ఆయనతో మాట్లాడించారు. చేవెళ్ల అభ్యర్థిని గెలిపించుకొని తీసుకు వస్తే పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత సముచిత న్యాయం కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు.దీంతో మెత్తబడ్డ వసంతరం శనివారం సాయంత్రం భీంభరత్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భీంభరత్ మాట్లాడుతూ..ఎమ్మెల్యే టికెట్ కోసం స్థానికంగా ఉన్న ముగ్గురం పోటీ పడ్డామని.. తమలో ఎవరికి ఇచ్చినా కలిసి పనిచేస్తామని ముందుగానే ఇచ్చిన మాట ప్రకారం షాబాద్ దర్శన్, సున్నపు వసంతం కలిసి రావడం సంతోషకరమని అన్నారు. అందరం కలిసి పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చేందుకు కృషి చేస్తామన్నారు. వసంతం మాట్లాడుతూ.. టికెట్ కోసం ఆశించగా రాకపోవటంతో బాధతోనే రెబల్‌గా పోటీ చేసేందుకు సిద్ధమయ్యాను తప్ప పార్టీని వీడే ఉద్దేశం లేదని స్పష్టం చేశారు.అధిష్టానం ఇచ్చిన హామీతో పార్టీలో పనిచేస్తూ పామెన భీంభరత్‌ను గెలిపించుకుంటామని చెప్పారు.సమావేశంలో పార్టీ నియోజకవర్గ సమన్వయ కమిటీ అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి,పలువురు నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న భీంభరత్, పక్కన సున్నపు వసంతం



కేఎల్ఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేట నాయకులు

మహేశ్వరంలో కాంగ్రెస్ గెలుపు ఖాయం

- 'గ్యారంటీ'గా అమలు చేస్తాం
- బీఆర్ఎస్ ప్రభుత్వం మాటలు తప్ప చేసిందేమీ లేదు
- హస్తం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఎల్ఆర్

కందుకూరు: మహేశ్వరంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం తథ్యమని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) ధీమా వ్యక్తం చేశారు. జెడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.కృష్ణ నాయక్ ఆధ్వర్యంలో శనివారం మండల పరిధిలోని 15 గ్రామాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రచారం నిర్వహించారు. వివిధ గ్రామాల్లో పార్టీ కార్యాలయాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను కచ్చితంగా అమలు చేస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మాటలు తప్ప చేసిందేమీ లేదన్నారు. కార్యక్రమంలో బడంగ్‌పేట మున్సిపల్ చైర్‌పర్సన్ చిగురింత పారిజాత, వైస్ ఎంపీపీ జి.శమంత, పీసీసీ ప్రచార కమిటీ సభ్యుడు సరికొండ మల్లేష్, నాయకులు వెంకట్‌రామ్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కొత్తూర్‌లో మాట్లాడుతున్న కేఎల్ఆర్

కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

మండల పరిధిలోని మీర్‌ఖాన్‌పేటలోని బీజేపీ, బీఆర్ఎస్‌కు చెందిన పలువురు భారీ ఎత్తున కేఎల్ఆర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఢిల్లీ వెంకటేశ్, జెడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ దేరంగుల నర్సింహాతో పాటు ఉప సర్పంచ్ శకుంతల, వార్డు సభ్యులు, నాయకులు కాకి నర్సింహ, కాకి మంజుల, ఒంగూరి సాయిలమ్మ, ఎస్.శంకరయ్య, వి.గీత, కె.మహేశ్, డి.వినయ్‌కుమార్, కాకి సంతోష్‌కుమార్, రాజు, శ్రీనివాస్, విజేందర్, వెంకటేశ్, రాములు, విష్ణు, డప్పు రాములు తదితరులు శనివారం కేఎల్ఆర్ కార్యాలయంలో ఆయన సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో నాయకులు కె.మదన్‌పాల్‌రెడ్డి, ఎ.జగదీష్‌బాబు, బి.జంగయ్య, కె.సత్తయ్య, జి.రవి, పి.మధుసూదన్, విష్ణు పాల్గొన్నారు.

అక్రమ మద్యం, నిల్వలను అరికడతాం

- సరూర్‌నగర్ యూనిట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవీందర్ రావు



మాట్లాడుతున్న సరూర్‌నగర్ యూనిట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవీందర్ రావు

మహేశ్వరం: ఎన్నికల ప్రవర్తనా నియమాలకు విరుద్ధంగా అక్రమంగా మద్యం పంపిణీ చేసినా, నిల్వ చేసినా కఠిన చర్యలు తప్పవని సరూర్‌నగర్ యూనిట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ టి.రవీందర్ రావు పేర్కొన్నారు. మహేశ్వరం ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడారు. వాహనాల తనిఖీలతో పాటు, మద్యం అక్రమ రవాణా చేస్తూ చిక్కిన వారిపై కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినప్పటి నుంచి నేటి వరకు ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎక్సైజ్ శాఖల ఆధ్వర్యంలో దాడులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. బెల్టు దుకాణాలు, గంజాయి, గుడుంబా నియంత్రణకు ప్రత్యేక టీమ్‌లుగా విభజించి 24 గంటల పాటు పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. సరూర్‌నగర్ యూనిట్ ఎక్సైజ్ శాఖ పరిధిలో ఉన్న మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, షాద్‌నగర్, కల్వకుర్తి, ఎల్‌బీ నగర్ నియోజకవర్గాల్లో రూ.3.46 కోట్ల విలువ చేసే 1,15,151 లీటర్ల మద్యం, రూ.19.53 లక్షల విలువైన 78 కిలోల గంజాయి, రూ.4.39 లక్షల విలువ చేసే నాలుగు వాహనాలను సీజ్ చేశామన్నారు. మహేశ్వరం ఎక్సైజ్ కార్యాలయం పరిధిలో 72 కేసులు నమోదు చేసి రూ.58.20 లక్షల విలువ చేసే 6,380 లీటర్ల మద్యం, 81 లీటర్ల ఇతర రాష్ట్రాల మద్యం పట్టుకున్నట్లు తెలిపారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్, ఎక్సైజ్ టీమ్, స్టేట్ టాస్క్ ఫోర్స్ టీమ్‌లను విభజించి దాడులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అక్రమ మద్యం విక్రయాలు, నిల్వల సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరూ ఎక్సైజ్ పోలీసులకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ నోడల్ అధికారి హనుమంత రావు, మహేశ్వరం ఎక్సైజ్ సీఐ వీణారెడ్డి, ఎస్‌ఐలు ప్రవీణ్ కుమార్, హన్మంత్ నాయక్ పాల్గొన్నారు.

అభ్యర్థులకు పేర్ల తలనొప్పి

తాండూరు: తాండూరు అసెంబ్లీ బరిలో ఉన్న ప్రధాన పార్టీ అభ్యర్థులకు కొత్త చిక్కు వచ్చి పడింది. బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే పంజుగుల రోహిత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మనోహర్‌రెడ్డి పేర్లు కలిగిన ఇద్దరు నామినేషన్ దాఖలు చేయడంతో ఓట్లు చీలిపోయే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.



పార్సిల్‌లో బుల్లెట్ పంపి..

- తోటి వ్యాపారికి బెదిరింపులు
- ఇద్దరి అరెస్ట్

చాంద్రాయణగుట్ట: వ్యాపారంలో వచ్చిన నష్టాల నుంచి బయట పడేందుకు తోటి వ్యాపారికి పార్సిల్‌లో బుల్లెట్ పంపి బెదిరింపులకు పాల్పడిన ఘటనలో ఇద్దరు వ్యక్తులను చాంద్రాయణగుట్ట పోలీసులు అరెస్ట్ చేసి శనివారం రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ గురునాథ్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. చాంద్రాయణగుట్టలో మంద మోహన్ రెడ్డి అనే వ్యక్తి ఎంఆర్ఎఫ్ టైర్స్ షోరూం నిర్వహిస్తున్నాడు. ఇతని మాదిరిగానే మహ్మద్‌నగర్‌లో ఫిరోజ్ ఖాన్ కూడా 'ఖాన్ సాబ్ డీలర్ మల్టీ బ్రాండ్ టైర్స్' పేరుతో దుకాణాన్ని నిర్వహించేవాడు. వ్యాపారంలో నష్టం రావడంతో అప్పులపాలయ్యాడు. వాటి నుంచి గట్టెక్కేందుకు మోహన్ రెడ్డిని బెదిరించి డబ్బులు వసూలు చేయాలని నిర్ణయించుకున్నాడు. ఇందులో భాగంగా మోహన్ రెడ్డికి ఇంటర్నెట్ కాల్ చేసి 'ధనం-గుప్త నిధులు' ఉన్నాయని బెదిరించి డబ్బులు డిమాండ్ చేశాడు. ఇందుకు గాను అదే ప్రాంతానికి చెందిన సాలంకి విఠల్ రావు సహాయం కోరారుడ. రుణ దాతల నుంచి ప్రాణహాని ఉందని దేశవాళీ తుపాకీ తెచ్చివ్వాలని కోరుతూ రూ.80 వేలు ఇవ్వడంతో అతను నాసిక్ నుంచి అతడు పిస్తోల్ తెచ్చిఇచ్చాడు. పథకంలో భాగంగా పార్సిల్‌లో బుల్లెట్‌ను పంపిన ఫిరోజ్ ఖాన్ రూ.50 లక్షలు ఇవ్వకపోతే చంపేస్తా మని మోహన్ రెడ్డికి ఫోన్ చేసి బెదిరించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వారి నుంచి దేశవాళీ పిస్తోల్, ఫోర్డ్ కారు, మూడు సెల్‌ఫోన్లు, రూ.10 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు.సమావేశంలో డీఐ కె.రఘు కుమార్ తదితరులు పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న ఇన్‌స్పెక్టర్ గురునాథ్

జూపార్క్‌కు ఐఎస్ఓ సర్టిఫికెట్

బహదూర్‌పురా: నెహ్రూ జూలాజికల్ పార్కు ప్రణాళిబద్ధమైన మెరుగైన నిర్వహణ, వన్యప్రాణుల సంరక్షణ, అంతరించిపోతున్న వన్యప్రాణుల సంతానోత్పత్తితో పాటు జూలో చేపట్టిన పలు కార్యక్రమాలకు జూపార్కుకు నాలుగోసారి హెచ్‌వైఎం ఇంటర్నేషనల్ సర్టిఫికెట్ లభించింది. జూపార్కులో ఆన్‌లైన్ టికెట్ విధానాన్ని అమలు చేస్తున్నందుకు ఈ సర్టిఫికెట్ లభించిందని జూపార్కు అధికారులు పేర్కొన్నారు. ఈ సర్టిఫికెట్‌ను హెచ్‌వైఎం మేనేజింగ్ డైరెక్టర్ ఎ.శివయ్య జూపార్కు క్యూరేటర్ హిరేమత్‌కు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సునీల్ మాట్లాడుతూ అంతరించిపోతున్న వన్యప్రాణుల సంరక్షణ, మెరుగైన నిర్వహణ ద్వారా వన్యప్రాణులను సంరక్షిస్తూ ప్రణాళికబదద్ధమైన సంతానోత్పత్తి, పరిశోధన జూపార్కులో కొనసాగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.



సాక్షి సండే క్లాసిఫైడ్స్

Education

■ జనవరి, మార్చి, ఏప్రిల్ పరీక్షల్లో 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, పీజీ 100% పాస్ గ్యారంటీ. ఫెయిలైతే రీకౌంటింగ్ సౌకర్యం ద్వారా పాస్. ఫైన్‌తో అడ్మిషన్స్ కలవు. Ph: 6305979755 [H-793423]

Real Estate

■ ఉచితంగా ప్లాట్లు/భూమిని పొందడానికి సరైన సువర్ణ అవకాశము. ఈ అవకాశం నవంబర్ 30 వరకు మాత్రమే. Hyd సరౌండింగ్. Ph: 8019106121 [H-788348]

COMMERCIAL

■ Kondapur: 365 Sft fully furnished Studio Flats with Rs.15,000 Guaranteed Rentals from Day one 9440427842, 9908080841 [HA-31152]

FOR SALE

■ మియాపూర్ ప్రైమ్ లోకేషన్‌లో డూప్లెక్స్ విల్లాలో నెలకి 2 లక్షల ఆదాయం వచ్చే బ్యూటీపార్లర్ రన్నింగ్‌లో ఉన్న ఫర్నిచర్‌తో సేల్‌కి కలదు. ✆ 73309 49413 [B-1206434]

FLAT FOR SALE

■ 3BHK Flat for sale, Semi Furnished 2 Car Parking at PSR Pride Near Canton Row House, Kompally. Cont: 6302561690 [H-189448]

■ 1 BHK Flat for sale Malkajgiri Vishnupuri colony Modular Kitchen, Fully Interior 3rd Floor No Lift, Only 20 Lakhs. Ph: 9618033817 [H-788209]

■ 3 Bed Room Flats for Sale 400 Yards land [6 Flats only] East Facing Masabtank Cell: 9849306939 [HA-06669]

■ New Flat, Gated Community, Ready to Occupy, 1455 sft, 2 BHK with Car Parking, SMR Vinay Iconia, Kondapur. 8977064455 [H-189434]

■ '0' Kms from SEZ Financial Dist, Gachibowli, Hyd. Luxury Gated Apartments, 2 / 3 / 4 BHK Flats for Sale. Near Google, Amazon etc., Ph : 9849025003. [HA-11785]

■ Newly Constructed 3BHK flat 1,415 sft E/W Ready to occupation @ Hanumannagar near TKR Engg College Karmanghat, Lift, Generator Ph: 9391021558 [HA-1780]

■ OU Colony, Lanco Hills Road, Aditya Athena, Gated Community, North Facing, 3BHK New Flat, 12th Floor, 2435 Sft, Ready to Occupy, with All Amenities, 2 Car Parking. Ph: 9398810295 [HA-784]

■ 29 Lacks Only in Prime Location East & West Facing Proposed Flats for sale, Car Parking. Get Monthly Rent 20,000/- Ph: 9502937289 [H-189447]

■ Affordable 3BHK Flats in Ready to Occupy Gated Community, Must See Last 2 Flats Available for Sale No GST Call: 9490439711 [H-193247]

■ Amberpet Nr. 6No' Busstop 2.5BHK 3yrs Old W/F 1150 sft, 5th Floor (all amnts) Car Parking 24hrs security CC surveillance. Ph: 9391596339 [HA-606]

■ Affordable 3BHK Flats Near Infosys, Pocharam, Possession Within 6Months Gated Community, Modern Amenities. Visit Model Flats Call: 9700554544 [H-193246]

HOUSE FOR SALE

■ హయత్ నగర్, మునగనూరు బ్యాంక్ కాలనీలో 200 గజాలు S/F 1600 sft. కొత్త ఇల్లు అమ్మకానికి కలదు. కేవలం 99 లక్షలు మాత్రమే. ఫోన్ : 9849688626 [HA-1770]

■ మల్లంపేట్ గ్రా॥ దుండిగల్ మం॥ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా. 2380 చ.అ. విస్తీర్ణం, 66.62 చ.గ. అవిభాజ్య అవిభక్త స్థల వాటాతో - 3 BHK ఫ్లాట్ - ప్రభుత్వ రంగ బ్యాంక్ ద్వారా వేలం. సం॥: 7386623173, 9440201771 [HA-1342]

■ Vanasthalipuram, Gayatrinagar, W/F, 148 sq.yds. 3 Yrs old, Ground Floor Home, GHMC G+1 Permission, 83 Lakhs only. 9246586878 [H-189437]

■ New House for sale 2BHK Shadnagar bypass Road 140sq.yards ready to move, @46,00,000 Lakhs. 7780577647 [H-189442]

■ AS Rao Nagar, 4 BHK, 2400 sft, E/F, Villa, Home Theatre, Gated Community, Ready to Occupy in 6 Months. 9849969018, 9603988789 [H-189440]

LAND FOR SALE

■ విజయవాడ హైవే రామోజీ ఫిలిం సిటీ దగ్గర R1 జోన్‌లో గల 100 ఎకరాల వెంచర్ ల్యాండ్ అమ్మబడును. ఓన్లీ జెన్యూన్ బయ్యర్స్. సంప్ర: 7702595564 [HA-793383]

■ HMDA & RERA Villa Plots@TCS Adibatla, ORR Exit No.12, On 100Feet Road Facing ICICI Bank Loans Spot Registration. Ph: 9848475375 [H-793525]

LEASE / RENT

■ Godown Rent: 1650 / 1550 S.Ft Sheds rent KLM Shoping Mall Road, Canara Nagar, Very Near Warangal High-way ✆ 98482 70871 [B-2286]

PLOT FOR SALE

■ గజం కేవలం 3000/- మాత్రమే. రామోజీ ఫిలింసిటీ, ఇండస్ట్రియల్ పార్క్ దగ్గరలో అన్ని డెవలప్‌మెంట్స్‌తో ప్లాట్లు అమ్మకానికి కలవు. Ph: 8919577389 [HA-8101]

■ ముంబై హైవే, కంకోల్ టోల్‌గేట్ DTCP చ.గ. రూ.9500/- & ఫాం ప్లాట్స్ రూ.5,500/- నారాయణఖేడ్ రూ.6 లక్షలు 605 చ.గ రైతు బంధు, బీమా వర్తిస్తుంది. ఫోన్: 9291474747 [HA-1794]

■ ECIL- కీసర (Vill)లో ORR Exit నెం-8 ECILకి 12 km ఇళ్ల మధ్యలో అన్ని అత్యాధునిక సదుపాయాలతో ఓపెన్ విల్లా ప్లాట్స్ గ॥ కే॥ 23,999/- స్పాట్ రిజి. Ph: 9010884728 [H-793607]

■ 2,10 గుంటలు, 1/2ఎ, 1ఎకరం, కందుకూరు ఫార్మాసిటీ 200ఫీట్ల రోడ్డుకు 2nd బిట్, Amazon, 300ఎకరాల Govt మెడికల్ కాలేజీ, రెసిడెన్షియల్ లేఔట్ దగ్గర 10లక్షలకే గుంట Ph: 9848475375 [HA-10981]

■ Full Payment ఆఫర్‌లో : 605 గు॥ల ప్లాట్ 3 Lakhs only, రిజి॥ Rs 15K Extra ఉట్‌పల్లి, నాగలిగిద్ద (మం) నారాయణఖేడ్. 9182970057 [H-788470]

■ Farm Land New Venture Each Farm Site 5Guntas (605yds) 2km Warangal Hiway, 60ft BT Road Face, Nr. Yadadri Temple, Raigiri, RRR Launching Offer 3801/-yd (Fix) Ph: 8309610166 [HA-12536]

■ Diwali Dhamaka Offer:Mumbai Highway Facing, DTCP &RERA Approved, Residential Villa Plots @ SADASHIV PET, Clear title, Resale Assurance, Agents welcome Ph :9381832150 [HA-843]

■ Manikonda Panchavati Colony Semi-Commercial 400 Sq.Yad N/F Plot&300 Sq. Yad Residential East &South Corner Plot For Sale. Contact:(9 AM-10 PM) Ph:9246546336. [H-4279]

■ HMDA/DTCP/RERA Villa Plots for sale @Adiballa 27K/yd, Tharamathipet 26K/yd, Nandi-Vanaparthy 11K/Yd, Kadalhal 19K/yd. 8919129676 [H-189446]

■ Pride Park, Ameenpur, 2 East Facing Adjacent Plots for Sale, 267 sq.yds & 330 sq.yds. Location: https://bit.ly/myplots. Contact: 6301787721. [H-189435]

■ HMDA & RERA Villa Plots @ TCS Adibatla ORR Exit No.-12 on 100 feet Road Facing ICICI Bank Loans Spot Reg. Ph: 8096007555 [HA-10974]

TO-LET

■ Alwal, Omsai Colony, Opp: Rytu bazar, 3BHK Flat Rithika Apartment 2nd Floor for Rent@15000/- Call: 9948028272/ 9346230348 [H-189621]

■ Mettuguda, Near Metro Station, Main Road, 2BHK (980 sft) 1st floor, N/F, Flat for Office/ Resi. Carparking. Cont: 8125809598 [H-189450]

Services

ASTROLOGY

■ అదృష్ట మంత్రం దురదృష్ట మంత్రం దైవ శక్తిని మానవ శరీరం మీద ప్రాణ ప్రతిష్ట చేసే అదృష్టమతం. నవగ్రహాలు మాత్రమే దేవుళ్ళు అని చెప్పే జ్యోతిష్యం వాస్తు. బర్త్ టైం మస్ట్.10-11AM ✆ 86880 66126 [B-786409]

BUSINESS SERVICE

■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739 [H-788202]

BUSINESS OFFER

■ స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌లో కొత్త పాలసీ కోసం ఫోన్ చేయండి. లేదా ఏజెంట్‌గా జాయిన్ కావటానికి సంప్రదించండి. ఫోన్: 9000543747 [HA-12520]

■ మా బిజినెస్‌లో ప్రతి 45రోజులకి 10లక్షల టర్నోవర్ కలదు. లక్ష నుండి పెట్టుబడులు కావలెను. మంత్లీరిటర్న్స్. Ph: 9381867282 [HA-14121]

■ మీకు తెలిసిన వంట నైపుణ్యంతో మీ ఇంట్లోనే షీరో కిచెన్ ప్రారంభించి స్థిరమైన ఆదాయాన్ని పొందండి. ఉచిత సెమినార్‌లో పాల్గొనేందుకై మీ సిటీ పేరు వాట్సాప్ చెయ్యండి. 6309527444 [H-193281]

■ పెట్టుబడి పెట్టండి, అధిక, లాభాలు పొందండి, మది అతిపెద్ద సూపర్ మార్కెట్, కిరాణా, బియ్యం, రైస్ మిల్లుల బిజినెస్, పార్ట్‌నర్స్ కావలెను, అన్ని బిజినెస్‌కి మంచి లాభాలు, సంవత్సరానికి రెట్టింపు లాభం, రిటైర్డైన వారు, ఫైనాన్స్ ఇన్వెస్ట్ వారు, కొత్త వ్యాపారం వారు, బిజినెస్‌లో ఆసక్తి గల వారు డైరెక్ట్ Ph: 8008251356 [HA-1561]

■ Wanted Business Associates for online business. Contact: 9515943023 [HA-14031]

DEALERS

■ Milk Sales Agent & Executives for Buffalo Milk are Required In Twincities Call: KRSNA A2milk Farms Ph: 9502152124 [H-193283]

INSURANCE

■ కోటి రూ॥లు మొత్తం మెచ్యూరిటీ కొరకు, కోటి రూ॥ల తక్షణమే ఇన్సూరెన్స్ కొరకు ప్రతిరోజు 300/- రూ॥లు చొప్పున పొదుపు చేయండి. పెన్షన్స్, పిల్లల మనీబ్యాక్ LIC పాలసీల కొరకు, కరోనా రక్షక్ హెల్త్ పాలసీ కొరకు, శ్రీరామ్ చిట్స్ & డిపాజిట్ కొరకు సంప్ర: 9246351657. WWW.LICSAMRAT.COM [HA-12503]

HEALTH CARE

AYURVEDIC

■ కేరళ ఆయుర్వేద పంచకర్మ చికిత్స కేంద్రం ప్రారంభించేందుకు ఆసక్తి ఉన్నవారు సంప్ర: మా వద్ద అన్ని వ్యాధులకు ఆయుర్వేదం మందులు దొరుకును. Ph: 7893298095, 9704149695 [HA-30484]

HOME NEEDS

PEST CONTROL

■ చెదలు, బొద్దింకలూ నివారణ డోర్స్, విండోస్ కాబోర్డ్స్ పాడిరాలుట కొత్త ఇంటికి కెమికల్ ట్రీట్‌మెంట్ చేయబడును. నివారణ గ్యారెంటితో ఫోన్: 9550446581/ 9666566081 [HA-95435]

PERSONAL CARE

CHANGE OF NAME

■ I, Gotla Vincent Premalatha D/o Koma Christopher W/o Gotla Vincent Samuel, 43 years, R/o H.No.38-87/16, Plot No.B10, A.N.Colony, Near Mary Gold School, Sainikpuri X Road, Sec-bad-094. I have changed my Name from Gotla Vincent Premalatha (Old Name) to GOTLA PREMALATHA (New Name) for all records purpose [HA-793486]

■ I, Uttam Kumar Malik S/o Phani Bhusan Mallick R/o Flat No.401, Venkateshwara home, Lecturers Colony, Hayathnagar, Hyd. Changed my name as UTTAM MALLICK. [HA-793431]

■ I Madhavi Padidham w/o, P.Venkat Reddy R/o Villa No.61, Northstar Airport Boulevard, Sardar Nagar, Tukkuguda, Telangana, Pin: 501359 have changed my name to Madhavi Reddy Padidham [H-30212]

LOST

■ I, Rathod Ravindernaik, S/o. Rathod devanand naik. aged: 40 yrs. Occ: Pvt employee. R/o: H.No:1-112/94, Sy No: 28. Nadigadda thanda. Nr old age home, Miyapur, Serilingampally mandal, Rangareddy District, TS 500049. I have lost my original passport No.S1975121 Date: 25-10-2023. Time: 6:00pm [H-193332]

OLD AGE HOME

■ ఈశ్వర్ హోం కేర్ సర్వీస్ Govt Reg: 357765 24గం॥ వృద్ధులు, పేషెంట్ల సేవకు, బేబీకేర్, ఇంటి/వంటపనికి పని మనుషులను మీ ఇంటికి పంపబడును. 8374551099/ 8977641099 [H-793516]

■ హరే కృష్ణ హోంకేర్. వంట/ఇంటి పనిచేయుటకు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను 24 గం॥లు చూసుకొనుటకు మీ ఇంటికే కేర్‌టేకర్స్‌ను పంపబడును. హైదరాబాద్. Ph: 9640358899/ 9640158899 [H-793652]

■ వృద్ధులకు, బెడ్‌పేషెంట్స్‌కు, దీర్ఘ వ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24గం॥ వైద్య, భోజనం వసతి ఉప్పల్, ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467036. [H-793483]

TOURS & TRAVELS

■ శ్రీలంక శక్తి పీఠం - రామాయణ యాత్ర(6రో) 36K, సింగపూర్-మలేషియా (6రో) 69K, దుబాయ్(5రో) 69K, బాలి (5రో) 69K, వియత్నాం - కంబోడియా - థాయిలాండ్ (9రో) 99K. Ph: 7399664466 [H-793551]

■ 17/11/23 12జ్యోతిర్లింగాలు, 5 ద్వారకలు, సముద్రంలో శివలింగాలు (గుజరాత్, భావ్ నగర్) *10/12/23 పంచారామాల యాత్ర 3 రో॥. *29/12/23 రామేశ్వరం కన్యాకుమారి యాత్ర. భాస్కరరావు. Ph: 9848486847 [HA-12525]

Wanted

■ హయత్‌నగర్‌లో మంచి రన్నింగ్‌లో ఉన్న టిఫిన్ సెంటర్ కమ్ మెస్ లీజుకు ఇవ్వబడును మరియు వంట మాస్టర్ కావలెను. ఫోన్: 9347171036, 8466993354 [HA-793429]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376 [H-788206]

■ మల్కాజిగిరిలో జ్యూట్/కాన్వాస్ బ్యాగుల కోసం అనుభవజ్ఞులైన లేడీ టైలర్లు కావాలి. శిక్షణ + నెలనెలా జీతం+బస్‌పాస్ Ph: 9063771065 [HA-95430]

■ విజయవాడలో A/C & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/C టెక్నీషియన్స్-3, డోర్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ:18 - 25,000 ట్రైనింగ్ / భోజనం / వసతి ఫ్రీ. ✆ 91771 77244 [B-1206681]

■ జీవితాంతం ఎక్కువ సంపాదన ఏ పెట్టుబడి లేకుండా కావాలంటే LIC ఏజెంట్‌గా చేరండి. 10th పాస్ అయి ఆడ/మగ పార్ట్/ఫుల్ టైం పనిచేయుటకు సంప్ర: 9246351657 [HA-11793]

■ వంట, ఇంటి పనికి, పిల్లలను, వృద్ధులను, పేషెంట్స్‌ని చూసుకోవడానికి, కేర్‌టేకర్స్, ఆయలను మీ ఇంటి వద్దకు పంపబడును 20-40 సం. ఫ్రీ/వ వర్కర్స్ కావలెను. ఫోన్ : 6309807798, 9121099519 [H-788205]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఉచిత వసతి + భోజనం. జీతం: 18K. Ph: 9848571888/ 9640400073 [H-189349]

■ ప్రముఖ బ్యాంకింగ్ ఇన్సూరెన్స్ సేవా సంస్థ నందు పార్ట్‌టైం/ఫుల్ టైం పనిచేయుటకు 10th ఆపైన చదివిన వారు కావలెను. ఫిక్స్‌డ్ పేఅవుట్ కలదు. సంప్ర॥ 9985944266 [Y-798284]

■ Urgent Req: ప్రముఖ కార్పొరేట్ కంపెనీలో వర్క్ చేయుటకు మార్కెటింగ్ ఆఫీసర్ (M/F) & (F) టెలికాలర్స్ కావలెను. నో టార్గెట్, ఫిక్స్‌డ్ సాలరీ + ఇన్సెంటివ్స్, Age: 18-30yrs, Qly: 10th-డిగ్రీ డైరెక్ట్ కంపెనీ జాబ్ సంప్ర: 7386481188 [H-193248]

■ ప్రకృతి ఇన్ ఫ్రా, హైదరాబాద్ బ్రాంచ్ నందు పనిచేయుటకు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, మార్కెటింగ్ ఛానల్ పార్ట్‌నర్స్ కావలెను. Banjara Hills. Ph: 7569391136 [H-193285]

■ ప్రముఖ డిగ్నిటీ వాటర్ ప్యూరిఫైర్స్ కంపెనీలో M/F సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ & టెలికాలర్స్ కావలెను Sal: UP to 1 Lakh ASPR మార్కెటింగ్ PVT - LTD, DSNR. Ph: 9666889013/ 9390356112 [H-793428]

■ వంట మనిషి కావలెను ప్రముఖ కాలేజీలో పనిచేయుటకు జీతం: 15వేలు - 30వేలు, నిజాంపేట్ రోడ్డు, జేఎన్టీయూ దగ్గర ఫోన్: 8500003437, 9502937699 [HA-30274]

■ హైదరాబాద్‌లో ఇంటిపని వంటపని మరియు పిల్లలను చూసుకొనుటకు 45సం॥లోపు ఆడ పనివాళ్ళు. జీతం: 15,000/-, భోజన వసతి కల్పించబడును. Ph: 8143998280 [HA-14025]

■ Wanted Lady Telecaller knowledge Hindi, Telugu must Ph: 9395559626, 9652334426 [H-95559]

■ Wanted Feild Sales Executive (Only Male). Sal: upto 20K+Inc. Paytm Company Location: Kukatpally, Miyapur, Bachupally, Chandanagar. 9030912345, 6303905761 [HA-637]

■ In KPHB for Medical Agency, Ladies and Executive cum Supply Boys. Salary: 30,000/-, Vehicle must, KRISHI PHARMA, Road No.4. Ph: 9849328601 [H-788397]

■ Wanted Lady high school Science, primary and K.G Teachers Patmos high school Fathenagar near Masjid. Ph: 9177533556/ 9701750441 [HA-95429]

FACULTY TEACHERS

■ Req staff for Inter Maths, commerce, Civics, Economics, English & Computers (Degree) Salaries upto 60K PM Cont: Sri Chandra College, Champapet. Ph: 9052016313, 9666156313 jobsatsrichandra@gmail.com [H-193269]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజు ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు

సాక్షి క్లాసిఫైడ్స్

3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

హైదరాబాద్ సిటీ ఎడిషన్‌లో 5 ప్రకటనలకు రూ. 2280/- (4 లైన్లు). ప్రతి అదనపు లైనుకు రూ. 540/-

గమనిక : జాకెట్ మీరు ఇచ్చే అన్ని ప్రకటనలపై 5% GST అదనం

జోన్ సెంటర్స్

దిల్‌సుఖ్‌నగర్	9912348016	రాజేంద్రనగర్	9010202372
ఎల్.బి.నగర్	9912225475	కూకట్‌పల్లి	9912225476
తార్నాక	9010202751	బాలానగర్	9951602997
సికింద్రాబాద్	9010299013	మల్కాజ్‌గిరి	9505507562
చిక్కడపల్లి	9912225453	మెహదీపట్నం	9912225468
అబిడ్స్	9705144457	చందానగర్	9010213322
అమీర్‌పేట్	9505507563	ఉప్పల్	7095250115

వివరాలకు : 6-2-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34
Ph: 040-2325 6000, Ext : 6235 Cell : 9912225453

పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోండి

తాండూరు రూరల్: ఎన్నికల విధుల్లో ఉన్న వారు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్ సూచించారు. శనివారం తాండూరు పట్టణంలోని రిటర్నింగ్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటు వజ్రాయుధం అని, ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. విధుల్లో ఉన్న ఉద్యోగులు, సిబ్బంది తమ ఓటును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వేయాలని చెప్పారు.

సమాజ సేవకు పాటు పడాలి



డాక్టర్ షహనాజ్‌ను సత్కరిస్తున్న దామోదర్ గుప్తా

హిమాయత్‌నగర్: ప్రతి ఒక్కరూ సమాజ సేవకు పాటు పడాలని తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా అన్నారు. శనివారం బషీర్‌బాగ్‌లోని దేశోద్ధారక భవన్‌లో డాక్టర్ షహనాజ్ సంఘ సేవకురాలిగా మూడు ప్రపంచ రికార్డులు పొందిన సందర్భంగా భారత్ ఆర్ట్స్ అకాడమీ, ఏబీసీ ఫౌండేషన్ సంస్థల ప్రతినిధి లయన్ డాక్టర్ కె.వి.రమణారావు అధ్యక్షతన ఆత్మీయ సత్కార కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన కోలేటి దామోదర్ గుప్తా, జస్టిస్ అల్తాఫ్ హుస్సేన్ ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సమాజ సేవలో షహనాజ్ ముందు వరుసలో నిలవడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్క మహిళ షహనాజ్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. దైవాజ్ఞ శర్మ మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో సేవా కార్యక్రమాలు చేసే వారు చాలా తక్కువ అని, ఇటువంటి మహిళలను ప్రభుత్వాలు ప్రోత్సహించాలన్నారు. లయన్ డాక్టర్ కేవీ రమణారావు మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్లో టీచర్‌గా పనిచేస్తున్న షహనాజ్ స్కౌట్ అండ్ గైడ్స్‌లో ఉచిత శిక్షణ అందిస్తూ చేస్తున్న సేవా కార్యక్రమాలు గుర్తించి అవార్డులు అందజేసినట్లు తెలిపారు. షహనాజ్ మాట్లాడుతూ... భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు.

IDBI BANK | IDBI బ్యాంక్ లిమిటెడ్, 3వ అంతస్తు, డి.నం. 5-9-89/1 మరియు 2, చాపెల్ రోడ్, హైదరాబాద్-500 001, తెలంగాణ, www.idbibank.in, ఇ-మెయిల్: sachin.harale@idbi.co.in | అమ్మకం ప్రకటన

CIN: 65190MH2004GOI148838

స్థిరాస్తుల అమ్మకం కోసం అమ్మకం ప్రకటన

అనుబంధం-IV-A (రూల్ 8 (6) మరియు రూల్ 9(1)లోని నిబంధనలు చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ('రూల్స్')లోని రూల్ 8(6) మరియు 9(1)కు నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ('చట్టం') క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన

IDBI బ్యాంక్ లిమిటెడ్ సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ ఛార్జ్‌వేసిన దిగువ వివరించబడిన స్థిరాస్తులు IDBI బ్యాంక్ లిమిటెడ్ అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనంలోకి తీసుకోబడినవని మరియు ప్రతి అస్తుల రిజర్వు ధరలు మరియు బయానా డిపాజిట్లు (EMD)తో పాటు దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/ గ్యారంటార్(ల) నుండి IDBI బ్యాంక్ లిమిటెడ్, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తాలను రాబట్టుకునేందుకు సదరు అస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి", "అక్కడ అలాగే" మరియు "అక్కడ ఏమున్నవో అవే" ప్రాతిపదికన డిసెంబర్,14 2023న (దిగువ ఇవ్వబడిన సవివరమైన షెడ్యూలు ప్రకారం) సెక్యూర్డ్ క్రెడిటార్‌చే విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(ల)కు మరియు గ్యారంటార్(ల)కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

ముఖ్యమైన తేదీలు	
బిడ్ డాక్యుమెంట్ అమ్మకం తేది	నవంబర్ 14, 2023 నుండి
తనిఖీ తేది	ముందస్తు అభ్యర్థనతో ప్రతీ పనిరోజున నవంబర్ 13, 2023 నుండి డిసెంబర్ 13, 2023 వరకు ఉ.10.30 గం. నుండి సా.5.00 వరకు
బిడ్ దాఖలుకు చివరి తేది	డిసెంబర్ 12, 2023
బిడ్లు తెరుచుట	డిసెంబర్ 13, 2023
ఇ-వేలం తేది మరియు సమయం	డిసెంబర్ 14, 2023 ఉ.11.00 గం. నుండి
రుణగ్రహీత(ల) పేర్లు	ఎస్/శ్రీ గుట్ట కోటయ్య, కోమటి నరసింగ్‌రావు, మురళీధర్ రాజు తిరుపతి
తనఖాదారు(లు) మరియు గ్యారంటార్(ల) పేర్లు	మెసర్స్ KNR ప్రాజెక్ట్స్, ప్రాతినిధ్యం వహించు భాగస్వాములు అంటే ఎస్/శ్రీ గుట్ట కోటయ్య, కోమటి నరసింగ్‌రావు మరియు తుపాకుల సింగారావు
మొత్తం బకాయి	సెప్టెంబర్ 30, 2023 నాటికి రూ. 16,43,49,550తో పాటు ఖర్చులు, చార్జీలు మరియు కాంట్రాక్చువల్ రేటు వంతున సెప్టెంబర్ 30, 2023 నుండి వర్తింపుతో దానిపై తదుపరి వడ్డీ మరియు అమలులోకి వచ్చే చక్రవడ్డీ.

స్థిరాస్తుల వివరాలు: తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, కందుకూరు మండలం, పులిమామిడి గ్రామం మరియు గ్రామపంచాయతీ వద్దగల సర్వే నం.84/2, 120, 120సి, ఎ, ఇ, 123, 123/బి లోని దిగువ తెలిపిన ఖాళీ ప్లాట్లు (మొత్తం: 23 నంబర్లు).

క్ర. సం.	ప్లాట్ నం.	విస్తీర్ణం (చ.గ)	ప్లాట్ల సరిహద్దులు				రిజర్వు ధర (రూ.లక్షలు)	బయానా (రూ.లక్షలు)
			ఉత్తరం	దక్షిణం	తూర్పు	పశ్చిమం		
1	217	365	ప్లాట్ నం.223	40 అ.రోడ్డు	పొరుగువారి భూమి	ప్లాట్ నం.218	19.71	2.00
2	152	351	ప్లాట్ నం.151	పొరుగువారి భూమి	ప్లాట్ నం.153	40 అ.రోడ్డు	15.80	1.58
3	138	252	ప్లాట్ నం.139	పొరుగువారి భూమి	40 అ.రోడ్డు	ప్లాట్ నం.137	11.34	1.14
4	137	353	ప్లాట్ నం.136	పొరుగువారి భూమి	ప్లాట్ నం.138	40 అ.రోడ్డు	12.71	1.28
5	165	335	ప్లాట్ నం.164	పొరుగువారి భూమి	ప్లాట్ నం.166	40 అ.రోడ్డు	15.08	1.51
6	44	700	ప్లాట్ నం.40,41	60 అ.రోడ్డు	ప్లాట్ నం.45	ప్లాట్ నం.43	40.95	4.10
7	43	700	ప్లాట్ నం.41,42	60 అ.రోడ్డు	ప్లాట్ నం.44	40 అ.రోడ్డు	56.70	5.67
8	115	267	ప్లాట్ నం.114	ప్లాట్ నం.116	ప్లాట్ నం.126	40 అ.రోడ్డు	20.43	2.05
9	90	267	ప్లాట్ నం.86	40 అ.రోడ్డు	ప్లాట్ నం.91	ప్లాట్ నం.89	15.62	1.56
10	102	300	40 అ.రోడ్డు	పొరుగువారి భూమి	ప్లాట్ నం.103	ప్లాట్ నం.101	10.80	1.10
11	104	312	40 అ.రోడ్డు	పొరుగువారి భూమి	40 అ.రోడ్డు	ప్లాట్ నం.103	14.04	1.40
12	128	267	ప్లాట్ నం.129	ప్లాట్ నం.127	40 అ.రోడ్డు	ప్లాట్ నం.113	16.82	1.70
13	173	267	ప్లాట్ నం.174	ప్లాట్ నం.172	ప్లాట్ నం.లు 184 మరియు 185	40 అ.రోడ్డు	15.62	1.56
14	199	267	ప్లాట్ నం.198	ప్లాట్ నం.200	40 అ.రోడ్డు	ప్లాట్‌నం.193, 194	16.82	1.70
15	218	267	ప్లాట్ నం.223	40 అ.రోడ్డు	ప్లాట్ నం.217	ప్లాట్ నం.219	15.62	1.56
16	206	267	ప్లాట్ నం.207	ప్లాట్ నం.205	ప్లాట్ నం.213	40 అ.రోడ్డు	12.02	1.20
17	219	400	ప్లాట్ నం.222	40 అ.రోడ్డు	ప్లాట్ నం.218	ప్లాట్ నం.220	30.60	3.10
18	220	400	ప్లాట్ నం.221	40 అ.రోడ్డు	ప్లాట్ నం.219	40 అ.రోడ్డు	32.40	3.25
19	221	600	60 అ.రోడ్డు	ప్లాట్ నం.220	ప్లాట్ నం.222	40 అ.రోడ్డు	48.60	4.86
20	222	600	60 అ.రోడ్డు	ప్లాట్ నం.219	ప్లాట్ నం.223	ప్లాట్ నం.221	48.60	4.86
21	223	779	60 అ.రోడ్డు	ప్లాట్ నం.లు 217 మరియు 218	పొరుగువారి భూమి	ప్లాట్ నం.222	28.04	2.81
22	216	456	40 అ.రోడ్డు	ప్లాట్ నం.215	పొరుగువారి భూమి	40 అ.రోడ్డు	20.52	2.06
23	215	292	ప్లాట్ నం.216	ప్లాట్ నం.214	పొరుగువారి భూమి	40 అ.రోడ్డు	13.14	1.32

నియమ నిబంధనల సంగ్రహం:

1. ఆసక్తిగల బిడ్డర్లు PAN కార్డు (తప్పని సరి) ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్, ఓటర్ ఐడి కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ మొ॥వంటి KYC డాక్యుమెంట్లు (ఫోటో ఐడెంటిటీ మరియు చిరునామా రుజువులు)తోపాటు చెల్లింపు రుజువును పైన తెలిపిన చిరునామాలోని అధీకృత అధికారికి స్వయంగా దాఖలు చేయాలి. వేలంలో పాల్గొనేందుకు దరఖాస్తును ఆన్‌లైన్‌లో దాఖలు చేస్తే అంగీకరించబడదు మరియు తిరస్కరించబడుతుంది. అవసరమైన డాక్యుమెంట్లు మరియు ఫిల్లింగ్ ఫార్మాట్స్‌తో పాటు బిడ్‌ను పైన తెలిపిన చిరునామాలోని AO ని సంప్రదించి స్వయంగా దాఖలు చేయాలి. బయానా (EMD) ను IDBI Bank Ltd పేరున అకౌంట్ నం.0023491501002б, IFSC కోడ్: IBKL0000002, బ్రాంచ్ పేరు: IDBI Bank Ltd, Basheerbagh Branch, Hyderabadకు RTGS ద్వారా మాత్రమే చెల్లించాలి. ఆసక్తిగల బిడ్డర్లచే చెల్లించబడిన బయానా మొత్తానికి వడ్డీ ఇవ్వబడదు. బిడ్ వేయడం ద్వారా ఇ-వేలంలో బిడ్డరు పాల్గొనకపోతే బయానా స్వాధీనం చేసుకోబడుతుంది. బిడ్లు తెరిచిన తేదీ నుండి 3 నెలల వరకు అగ్రశ్రేణిలో ఉన్న ముగ్గురు బిడ్డర్ల యొక్క బయానా AO వద్ద ఉంచుకోబడుతుంది.
2. ఈ తేదీ నాటికి (చట్టబద్ధమైనవి లేదా ఇతరత్రా) చెల్లించవలసిన ఏవేని బకాయిల కొరకు మరియు ఇప్పటికి బకాయిగా ఉన్న వాటికి కూడా, గెలుపొందిన బిడ్డరు పేరున ఆస్తుల బదిలీ తరువాత ప్రభావితమయ్యే బకాయిలతో సహా AO బాధ్యత వహించరు మరియు గెలుపొందిన కొనుగోలుదారు మాత్రమే అట్టి బకాయిలకు బాధ్యత వహించాలి. వాటికి సంబంధించిన సమాచారం అందజేయుటకు IDBI ఎలాంటి బాధ్యత వహించరు. గెలుపొందిన బిడ్డరు స్థిరాస్తుల బదిలీ కొరకు స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్, ఖర్చులు, పన్ను లయబిలిటీలు, ఏవైనా ఉంటే వాటి కొరకు అవసరమైన అన్ని ఖర్చులు మొదలైన వాటిని భరించాలి.
3. స్థిరాస్తులలో ఏవేని పొరపాట్లు/వదిలివేసిన వాటికి/లేదా ఉన్నవాటికి/తక్కువగా ఉన్న మొ॥వాటికి లేదా ఏవేని అనుమతులు మొదలైనవి పొందేందుకు లేదా చట్టబద్ధంగా ఏర్పాటు చేయబడిన ఏదైనా అథారిటీకి గల బకాయిలకు IDBI బ్యాంక్ లిమిటెడ్ మరియు AO బాధ్యత వహించరు మరియు ఈ అమ్మకం ప్రకటనలో ఏదేని పొరపాటు, సరిగా లేనిదానికి లేదా వదిలివేసిన దానికి IDBI బ్యాంక్ లిమిటెడ్ మరియు AO బాధ్యత వహించరు.
4. ఎట్టి కారణం(లు) తెలియజేయకుండానే ఏదైనా లేదా అన్ని బిడ్లను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు AOకు హక్కు కలదు. అన్ని బిడ్లు తిరస్కరించబడితే, చట్టంలో నిర్దేశించిన విధంగా ఏవేని విధానాలద్వారా ఆస్తులు విక్రయించేందుకు AOకు హక్కు కలదు.
5. CBI చేస్తున్న విచారణ ఫలితానికి లోబడి అమ్మకం ఉంటుంది. అయితే, అమ్మకం లావాదేవి పూర్తి చేయడానికి మరియు యాజమాన్యాన్ని బదిలీ చేసే క్రమంలో, అమ్మకం సర్టిఫికెట్ సఫలీకృత బిడ్డర్‌కు జారీ చేయబడుతుంది మరియు సదరు అమ్మకం సర్టిఫికెట్ SRO వద్ద సఫలీకృత బిడ్డర్ పేరున రిజిస్టర్ చేయబడుతుంది. వీలైనప్పుడు సదరు ఆస్తి యొక్క లింకు డాక్యుమెంట్ల ధృవీకృత కాపీలను సఫలీకృత బిడ్డర్‌కు అందజేయబడును. అమ్మకం సర్టిఫికెట్ యొక్క లింక్ డాక్యుమెంట్లు CBI విచారణ ముగిసిన మీదట రిలీజ్ చేయబడతాయి.
6. అమ్మకం యొక్క సవివరమైన నియమనిబంధనల కోసం IDBI బ్యాంక్ వెబ్‌సైట్ అంటే www.idbibank.in లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి. ఏవేని స్పష్టీకరణ కోసం ఆసక్తిగల పార్టీలు సంప్రదించగలరు: శ్రీ సచిన్ ఎస్.హరాలే, DGM (టెలిఫోన్: 040-67694111, ఇ-మెయిల్: sachin.harale@idbi.co.in) మరియు శ్రీ ఎల్. సుబ్బారాయుడు, AGM (టెలిఫోన్: 040-66746044, ఇ-మెయిల్: ls.rayudu@idbi.co.in).
7. ఇ-వేలంలో సహాయం కోసం సంప్రదించగలరు: శ్రీ ధరణీకృష్ణ, మొబైల్: 99481 82222, ఇ-మెయిల్: telangana@c1india.com, వెబ్‌సైట్: https://www.bankeauctions.com, C1 India Pvt. Ltd, ఉద్యోగ్ విహార్, ఫేజ్-2, గల్ఫ్ పెట్రోకెమ్ బిల్డింగ్ నం.301, గుర్గావ్, హర్యానా - 122015

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్") ప్రకారం చట్టబద్ధమైన నోటీసులు

రుణగ్రహీతలు అంటే ఎస్/శ్రీ గుట్ట కోటయ్య, కోమటి నరసింగ్‌రావు, మురళీధర్ రాజు తిరుపతి మరియు తనఖాదారు(లు)/ గ్యారంటార్(లు) అంటే మెసర్స్ KNR ప్రాజెక్ట్స్, ప్రాతినిధ్యం వహించు భాగస్వాములు అంటే ఎస్/శ్రీ గుట్ట కోటయ్య, కోమటి నరసింగ్‌రావు మరియు తుపాకుల సింగారావు వారికి బహిరంగ ఇ-వేలం నిర్వహించడం ద్వారా ఈ నోటీసు తేదీ నుండి 15 రోజుల తరువాత పైన పేర్కొన్న స్థిరాస్తులు విక్రయించబడునని రూల్స్‌లోని రూల్ 9(1) క్రింద ఇందుమూలంగా తెలియచేయటమైనది. అయితే, రుణగ్రహీతలు/ తనఖా దారు(లు)/ గ్యారంటార్(లు) సెప్టెంబర్ 30, 2023 నాటికి రూ.16,43,49,550తో పాటు ఖర్చులు, చార్జీలు మరియు కాంట్రాక్చువల్ రేటు వంతున సెప్టెంబర్ 30, 2023 నుండి వర్తింపుతో దానిపై తదుపరి వడ్డీ మరియు అమలులోకి వచ్చే చక్రవడ్డీ బకాయిలు చెల్లించి మరియు వేలం వేయబడుతున్న స్థిరాస్తిని తిరిగి స్వాధీనం చేసుకోవచ్చును. ఒకవేళ రుణగ్రహీతలు/ తనఖాదారు(లు)/ గ్యారంటార్(లు) ఈ నోటీసు తేది నుండి 15 రోజులలోగా డిమాండ్ చేసిన విధంగా చెల్లించవలసిన బకాయిలను చెల్లించడంలో విఫలమైతే సంబంధిత రుణగ్రహీతలు/ తనఖాదారు(ల) యొక్క స్థిరాస్తులకు సంబంధించి పైన పేర్కొన్న బహిరంగ ఇ-వేలంతో ముందుకు కొనసాగేందుకు అధీకృత అధికారికి స్వేచ్ఛ కలదు.

తేది : నవంబర్ 10, 2023, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి